అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# ఋణానుబంధ రూపేణ...

-శ్రీమతి సిహెచ్. సుబ్బరత్నం

"ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం
జగన్నాథం సదానందభాజామ్;
భవద్భవ్య భూతేశ్వరం భూతనాథం
శివం శంకరం శంభుమీశాన మీడే"

బాలుగారి మృదుగంభీర స్వరముతో 'శివాష్టకము' టేప్ రికార్డరులో విన్పిస్తోంది.

శ్రీవారు అప్పుడే లేచి నట్టున్నారు.

తెల్లవారి పోయిందే! అనుకుంటూ హడావుడిగా లేచా. పని మనిషి వచ్చినట్టు లేదు. అలికిడి విన్పించలేదు. హడావుడిగా బక్కెట్టు, చెంబు, చీపురు తీసుకొని వాకిలి ఊడ్చి ముగ్గువేయడానికి తలుపుతీశా.

"కుయ్యి! కుయ్యి!" మని కీచుగా అరుపు విన్పించింది.

వీధిలైటు వెలుగులో అప్పుడు చూశా.

గడపనాను కొని ఒకదానిమీద ఒకటి తలపెట్టుకొని నాలుగు కుక్క పిల్లలు ముడుచుకొని పడుకుని ఉన్నాయి.

చాలా బలహీనంగా ఉన్నాయి. తల్లి ఆహారం కోసం ఎక్కడికో పోయినట్టుంది.

వాకిలి పాచి అయిందనిపించి లోపలికొచ్చా.

ఆయనను ఆఫీసుకు, పిల్లలను స్కూలుకు పంపించి మళ్ళీవచ్చి చూసేసరికి అవి అమ్మ మీదపడి పాలు తాగుతున్నాయి.

డొక్కలు అంటుకుపోయి కూడా మాతృ ప్రేమతో తృప్తిగా, తన్మయింగా కళ్ళు మూసుకొని పడుకొని ఉంది తల్లి.

నాకు చాలా జాలి అన్పించి అడుగున మిగిలిన అన్నం కొంచెంవేసి వచ్చా.

రోజూ ఏ పుణ్యాత్ములో విదిల్చిన నాలుగు మెతుకులు తిని మా దొడ్డి గుమ్మంలో ఉన్న బాదం చెట్టు నీడలో విశ్రమిస్తాయి ఈ తల్లీ, పిల్లలు.

రోజూ వాటిని చూడటం నా దినచర్యలో భాగమైతే "వీధిన బోయే తద్దినాలను నెత్తికెక్కించుకుంటున్నావు. నీకెన్నిసార్లు చెప్పినా తెలీదు. డర్టీ క్రీచర్సు!" అంటూ వాటిని అసహ్యించు కోవడం పిల్లలూ, శ్రీవారి వంతైంది.

అర్ధరాత్రి తలుపు మీద టకటక శబ్దమవుతుంటే ఎవరా అని తలుపు తీసేసరికి మద్రాసులో చదువుతోన్న మా సుపుత్రుడు చేతిలో అట్టపెట్టెతో ప్రత్యక్షమయ్యాడు.

"ఏమిటిరా? ఆ పెట్టె" అన్నా...

"ఎందుకు తొందరపడతావు? ఉండు చూపుతా" అని.



"డాడీ పోయినసారి వచ్చినప్పుడు మీరు నన్ను మద్రాసులో మంచి పమేరియన్ డాగ్ ఉంటే తెమ్మన్నారు కదూ! అందుకే దానికంటే మంచిది 'కాకర్ స్పేనియల్' తెచ్చా" అంటూ అట్టపెట్టెలో నుండి తెల్లగా కుందేలు పిల్లలాగున్న బుల్లి కుక్కపిల్లని తీశాడు.

"ఒరే ఎందుకురా ఇంకా కళ్ళు కూడా తెరవని దాన్ని వాళ్ళ అమ్మనుండి దూరంచేసి తీసుకొచ్చావు? మహా పాపం కదరా!" అన్నాను.

"నువ్వూరుకో మమ్మీ! నీకు తెలీదు. ఇది రాజమండ్రి లో పుట్టింది. దీనిపేరెంట్స్ అమెరికన్స్. ఆ యజమాని దీనిని అమ్మమని మద్రాస్‌లో ఇచ్చాడు. మా ఫ్రెండ్ ద్వారా తెలుసుకొని దీన్ని తెచ్చా. దీనికి మార్కెట్టులో ఎంతడిమాండో నీకేం తెలుసు." అన్నాడు.

మనసులోనే ధర అంచనా వేసుకుంటూ "ఎంతకు కొన్నావురా?" అన్నాను.

అప్పుడే నిద్రమత్తు ఒదిలిన శ్రీవారు "ఒరే! దాని ఖరీదు మీ అమ్మకు చెప్పావంటే హార్ట్ఎటాక్ వస్తుంది. ఈ అర్ధరాత్రి నేను హాస్పిటల్‌కు చావలేను" అంటూ...

"మంచి బ్రీడ్ దొరికిందిలే" అంటూ దానిని నిమురుతూ కూర్చున్నాడు. ఎప్పుడులేచారో తెలీదు అప్పుడే



మిగతా పిల్లలిద్దరు పాత దుప్పటిని నాలుగు మడతలు చేసి పరుపులాగా మెత్తగా ఉండేటట్టు చేసి చంటిపిల్లను ఎత్తుకున్నట్లు తెచ్చి దానిని పడుకోబెట్టారు.

ఏడు గంటలకు నేను పన్నెండుసార్లు లేపితేకాని లేవని పిల్లలు ఎప్పుడు లేచారో ఏమో! చాలా సీరియస్‌గా చర్చిస్తున్నారు.

నేను పాలగ్లాసులు టీపాయ్ మీద పెట్టి చూద్దును గదా! కుక్కపిల్లకు ఏ పేరు పెట్టాలా అని పేర్లలిస్టు వ్రాస్తున్నారు.

ఈ లోపల మా చిన్నవాడు పక్కింటికెళ్ళి అమూల్ స్ప్రేవాళ్ళ పిల్లల పేర్లలిస్టు పుస్తకం తెచ్చి, దానిలో వెతుకుతున్నారు. వీళ్ళ హడావుడి అంతా చూసిన శ్రీవారు "నేను మంచిపేరు చెపుతాను మీరంతా తప్పుకోవాలి అని. 'బంటి'అని చెప్పాడు.

"బలేఉంది" అటు పిల్లలు 'ఓ.కే.' అన్నారు.

"ఇదో ఈ రోజు మన 'బంటి' వచ్చిన సందర్భంగా స్వీటు చెయ్యవోయ్!" అని...

"పాపా! మీ ఫ్రెండ్స్ అందర్నీ సాయంకాలం పిలిచి 'బంటి'ని చూపించు. అమ్మనడికి 'రస్న' కలిపించి పిల్లలందరికీ ఇవ్వు" అంటూ ఆర్డర్ పాస్ చేసి వెళ్ళారు.

రోజూ మధ్యాహ్నం డైనింగ్ టేబిల్ దగ్గర వాళ్ళ ఫ్రెండ్స్‌తో కబుర్లతో సరిపోయేది.

అలాంటిది ఇప్పుడు బంటి కబుర్లు.

"డాడీ బంటీకి పాలతో బ్రెడ్ నానబెట్టి పెట్టమన్నారు. బ్రెడ్ లేకపోతే అన్నం మిక్సీలో వేసి పెట్టమన్నారు" అన్నాడు రవి.

"డాడీ రేపు వెటర్నరీ డాక్టరు దగ్గరకు తీసికెళ్ళాలి. ప్రతివారం చెకప్ చేయించాలి" అన్నాడు పెద్దవాడు.

సాయంత్రం పెద్ద బాగ్‌తో శ్రీవారు బజారునుండి వచ్చారు.

కుతికల మీదకు వచ్చినా ఎప్పుడూ ఒక్క వస్తువు కూడా తేని శ్రీవారు ఏం తెచ్చారబ్బా అనుకుంటూ గబగబ వచ్చా.

ఈ లోపలే ఒకొక్క వస్తువూ తీస్తున్నారు.

"పాపా! ఇది డాగ్ సోపు. గోరు వెచ్చని నీళ్ళు పెట్టి బంటీకి రోజూ స్నానం చేయించండి. ఇదో ఈ దువ్వెనతో నెమ్మదిగా దువ్వి ఈ పౌడరు రాయాలి. ఈ టవల్ కూడా బంటికే. బంటీకి పాలు పోయడానికి ఈ ప్లేటు. ఇవన్నీ ఒక అల్మారాలో సర్దండి." అన్నారు.

"ఇంకా బాగ్గ్‌లో ఏం ఉన్నాయి" అంటూ అడిగాడు చిన్నవాడు.

"ఇది డ్రాప్స్ మందు. రోజూ రెండు చుక్కలు నోట్లో వేస్తే బంటీ బొద్దుగా వస్తుంది. ఇదో ఈ రోజ్ కలర్‌ది డైజీప్లక్కు. ఇది అరగటానికి" అనేసరికి.

"డాడీ! ఈ టానిక్కు నాయనమ్మ తాగుతుంది"

ఉంది పాప.

"కుక్కలకు కూడా వాచుతారమ్మా! అంటూ ఇవి ఈ ఫ్లాక్ బెల్ట్. ఈ సీలు చైను కూడా దానికే" అంటూ వాగ్ వివరించి అన్నీ కొని పెట్టారు.

జీ.టీ.వి. ఎమ్.టీ.వి. ఆపకుండా పెట్టేవారు ఇప్పుడు టీ.వి. జోలికే పోవడం లేదు.

బంటీ తోటిదే లోకమయి పోయింది.

అన్ని సపర్యలు వాళ్ళే చేస్తున్నారు. కాని రెండో పని చేసినప్పుడు మాత్రం శుభ్రం చెయ్యడానికి కేకలేస్తారు.

ఫాన్ వెయ్యడం ఆలస్యం గబగబ వచ్చి కాళ్ళ మధ్య తలపెట్టుకొని పడుకొంటుంది.

"పెట్టి పుట్టాలంటారు. ఇదేకాబోలు" అనుకున్నా. "ఎంగిలి మెతుకులకు కూడా నోచుకొని ఆ కుక్క పిల్లలెక్కడ? మహారాజు భోగాలనుభవిస్తోన్న ఇదెక్కడ? అందుకే మనవాళ్ళు చెప్పే కర్మ సిద్ధాంతం వర్తిస్తుంది. పూర్వజన్మలో ఆ కుక్కపిల్లలు ఏం పాపం చేశాయో?! ఈ బంటి పూర్వజన్మలో పుణ్యం చేసిందేమో." అని ఆలోచిస్తూ కూర్చొన్నా.

"మమ్మీ! మరేమో డాక్టర్ అంకుల్ మీ ఇల్లు మొజాయిక్ ఫ్లోరింగా?" అన్నాడు.

"నేనేమో మాది స్పార్టెక్స్ అని చెప్పా! బంటికి అలాంటి ఫ్లోరింగ్ అయితే చల్లగా ఉంటుందట. బంటికి బెట్‌వాక్స్ ఇంజక్షను చేయించాం. జ్వరము వస్తుందని టాబ్లెటు కూడా ఇచ్చారు." అంటూ కీయిచ్చి వదిలిన బొమ్మలా గలగల మాట్లాడేస్తోంది.

మూడో నెల వచ్చేసరికి పిలల సంరక్షణలో తెల్లగా, బొద్దుగా తయారయ్యింది.

'బంటీ' అని పేరు పిలవగానే ఎక్కడున్నాసరే గునగున పరుగెడుతూ వస్తోంది.

ఒక్కటానిక్కు సీసా చూపిస్తే గునగున వస్తుంది. మరొకటి చూపిస్తే ఇల్లంతా పరుగెత్తిస్తుంది. కాని దొరకదు. అది కొంచెం చేదుగా ఉంటుంది. అందుకేమరి!

పిల్లలను హోం వర్క్ చేసుకోనివ్వదు.

పెన్ను లాగుతూ, పుస్తకమెత్తుకొని పరుగెట్టి ఇల్లంతా తిప్పిస్తుంది.

తలుపు తెరిస్తే బజారున పడి పరుగెడుతుంది. పట్టుకోవడము ఎవరివల్లా కాదు. ఒకసారి చూపిన వాళ్ళెవరూ దాన్ని దగ్గరకు తీయకుండా వదలరు.

బంటీ రాకతో మా ఇంట్లోకి చైతన్యమొచ్చింది. ఎప్పుడు సందడిగానే ఉంటుంది. కూరతరుగుతోంటే ప్రక్కనే వచ్చి కూర్చొంటుంది. పచ్చిముక్కలు తింటుంది.

"దానికి డైజెస్టు కాదు. వెయ్యవద్దు" అని పిల్లలు అరుస్తారు.

పాలల్లో బూస్ట్ వెయ్యందే తాగదు. ఒకరోజు బూస్ట్ అయిపోతే ఆ రోజు పాలుతాగలేదు. అప్పటికప్పుడు బజారు వెళ్ళి తెచ్చారు.

నలుగురం కూర్చుని మాట్లాడుతూంటే మధ్యలో తనుకూడా కూర్చొని చెవులు నిక్కబొడిచి అర్థమయినట్టుగా తల అటూఇటూ తిప్పుతూ భలేముద్దొస్తుంది.

"మూడో నెలలోపు అంటీ రేబిస్ ఇంక్షన్ వేయించాలన్నాడు. నూటఇరవై రూపాయలుపెట్టి చేయించారు."

చిన్న చిన్న వస్తువులను నోటకరుచుకొని తెచ్చివ్వడం లాంటివి దానికి రోజూ ట్రైనింగ్ ఇస్తున్నారు.

ఎండాకాలం వచ్చిందన్నందుకు గుర్తుగా ఎక్కడనీళ్ళు కనబడితే అక్కడ నాలుగు కాళ్ళు చాపి పడుకొంటుంది

అదిచూసి మరుసటి రోజే గ్లూకోన్.డి. తెచ్చి రోజూ మధ్యాహ్నం రెండు చెంచాలు నీళ్ళలో కలిపి తాగిపించమన్నారు శ్రీవారు.

పాప తన పుట్టిన రోజుకు కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులుతీసి కెమెరా కొనుక్కొని 'బంటి'తో రకరాల ఫోజులతో ఫోటోలు తీయించుకుంది.

ఎండాకాలపు సెలవులు ఎక్కడికీ వెళ్ళకుండానే గడిచి పోతున్నాయి.

నాకు ఒక్కోసారి వీళ్ళను చూస్తూంటే ఎవరి పిచ్చివాడి కానందం అనిపిస్తుంది.

అమ్మో! ఆ మాటపైకంటే ఇంకేముంది. "నీకు ఖర్చుపెట్టడం ఇష్టం లేదు. డాబుగా ఉండటం తెలీదు. సొసైటీలో ఎలా బతకాలో తెలీదు" అంటూ లెక్చరిస్తారు.

దేవుడికి కూడా పార్షియాలిటీ ఉందేమో? లేకపోతే ఆ బజార్లు కుక్కలకు ఎవరు టానిక్కు పోస్తున్నారు? డెట్‌వాక్స్ ఎవరు చేయిస్తున్నారు ఏదంటే అది తినడంలా?

## గోవింద కోరిక



గోవిందాలో ఈ మధ్య కొంత కాలంగా బాగా మార్పు కనిపిస్తోంది. కుర్రతనంపోయి పెద్ద మనిషి తరహా ప్రవర్తనతో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాడు. సినిమాలు కూడా బాగా ఆలోచించి అంగీకరిస్తున్నాడు. ఇప్పుడు గోవిందాకి ముగ్గురు దర్శకుల చిత్రాల్లో నటించాలని యమ కోరికగా ఉందిట. వాళ్ళు రాజ్‌కుమార్ సంతోష్, యాష్‌చోప్రా గోవింద్ నిహలానీ. సరే బానే ఉంది. మరి ఆ ముగ్గురికి గోవిందాతో సినిమా తీయాలని అనిపించాలి కదా! గోవింద 'లక్' ఎలా ఉందో?

-మౌర్య.

## పరిచయం



పేరు : చాకలకొండ సుబ్బరత్నం

భర్తపేరు : కొంపల్లి కోటేశ్వరరావు

ఉద్యోగం : ఒంగోలు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయిని.

హాబీలు : కుట్లు, అల్లికలు, పెయింటింగ్,పుస్తక పఠనం


అడ్రస్:

శ్రీమతి సి.హెచ్.సుబ్బరత్నం

వైఫాఫ్: కె.కోటేశ్వరరావు

10-2-23, ఆర్.ఆర్.ట్యాంక్ దగ్గర

ఒంగోలు - 523 002.



## రెండింటిలో

"నాకు ఉప్మా, ఇడ్లీ రెండూ బాగా చేయటంవచ్చు' అని పెళ్ళయిన మూడో రోజున భార్యతో అన్నాడు భర్త డైనింగ్ టేబుల్ దగ్గర..

"మంచిదే కానీ... ఇప్పుడు నాకు మీరుపెట్టింది ఆ రెండింటిలో ఏమిటి...? అడిగింది భార్య సందేహంగా.

-బి.సుజన్‌రాజా
ఇ.నం.3-8-17, రేచర్లపేట,
కాకినాడ - 533 003.

ఏం చేస్తున్నది వీటికి? ఆరోగ్యంగా లేవా? పిల్లలు అరుస్తున్నా నేను మాత్రం రోజూ ఆ పిల్లలకు కొంచెం అన్నం పెడ్తూనే ఉన్నా! అయితే డార్విన్ చెప్పిన థియరీ "స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్" జరుగుతూనే ఉంది. అన్నం పెట్టగానే ఒక వైపు పందులూ, ఒకవైపు పెద్దకుక్కలూ, మరోకవైపు కాకులూ వస్తాయి.

అందుకే కర్ర పట్టుకొని, అవి తినేవరకు ఉండి మరీ వస్తున్నాను.

"మీ మమ్మీకి పాపభీతి ఎక్కువ పుణ్యం అంతా మూట కట్టుకోనీ!" అంటూ శ్రీవారి ఎగతాళి వింటూనే ఉన్నా.

వాకిట్లో ఏదో బండి ఆగిన శబ్దమయితే గబగబా బయటకు వచ్చా చుట్టాలెవరైనా వచ్చారేమోనని.

"సింఫనీ! సింఫనీ!" అంటూ పిల్లలు రాగాలు పెడ్తూ దాని చుట్టూ తిరుగుతున్నారు.

ఈ టీ.వీ.ల పుణ్యమా అని పిల్లలు ఏ వస్తువునైనా ఇట్టే గుర్తుపడ్తున్నారు. మెకానిక్ వచ్చి ఎయిర్‌కూలర్ వాడే విధానం చెప్పి సెట్ చేసి వెళ్ళాడు.

అందరికంటే ముందు గబగబా వచ్చి పొట్ట నేలకానించి, కాళ్ళు చారచాపి తన్మయత్వంగా కళ్ళు మూసుకుపడుకుంది బంటీ! నా కోసమే సుమా! అన్నట్టు.

"నీ ఋణం వచ్చే జన్మలో కుక్కనై తీర్చుకుంటా" అంటారు ఇదే కాబోలు అనుకున్నా.

అందుకే "ఋణానుబంధరూపేణా పతి, పత్నిసు తాలయా" అన్నారు.

ఆరోజు ఎండబాగా నిప్పులు చెదురుతున్నట్టున్నందు వల్ల నాలిగింటిదాక ఎవ్వరం బైటికి రాలేదు.

బాత్‌రూమ్ కెళ్ళిన పాప "మమ్మీ! మమ్మీ!" అంటూ గావుకేకలు పెట్టింది. ఏమిటోగదా అని భయంతో అందరం ఒక్కసారి వెళ్ళాం.

ఎండవేడికి తట్టుకోలేక బాదంచెట్టుకింద నున్న కుక్క పిల్లలు బాత్‌రూమ్‌లో షవర్ లూజై చుక్క చుక్క నీరు పడుతూంటే దానికింద పడుకున్నాయి.

అది చూసినపాప అసహ్యముతో ఛీదరించుకొని కేకలు పెట్టింది. బొచ్చుకుక్క పిల్లకు ఎయిర్‌కూలర్ తెచ్చి పెట్టిన వీళ్ళు ఆ కుక్కపిల్లలు ఎండవేడికి తట్టుకోలేక బాత్‌రూమ్‌లో పడుకుంటే అంతహైరానా పడతారేం? వాటిది మాత్రం ప్రాణం కాదు. రెండూ కుక్కలేకదా? ఏమిటో! ఈ మనుషులే వానిలో అంతరాలను సృష్టిస్తున్నారని ఆ సాయంత్రమే తెలిసింది.

సాయంత్రం బ్రెడ్‌ముక్కలు 'బంటీ'కి అందించగానే ఒక ముక్క తిని రెండోముక్కను నోటకరచుకొని బాదం చెట్టు కిందపడుకున్న కుక్కపిల్లలకు పరుగెత్తుకుంటూ వెళ్ళి అందిచ్చింది.

వాటికున్న జ్ఞానం కూడా మనుషులకు లేదన్పించింది. స్వలాభం కోసం అంతరాలు సృష్టించి వాళ్ళల్లో వాళ్ళు తన్నుకుంటుంటారు. వినోదిస్తారు... ఏం మానవులో...?

శ్రీమతి సిహెచ్. సుబ్బారత్నం
W/o కె. కోటేశ్వరరావు
10-2-23, ఆర్.ఆర్. ట్యాంక్ దగ్గర,
ఒంగోలు - 523 002.



# ఎర

-సి హెచ్.మధు

వినూత్న, వినయ్ ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్ళిచేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు.

వినూత్న తండ్రి ఆ ఊళ్ళో బాగా ఉన్నవాడు... వినయ్‌ది బీద కుటుంబం.

కానీ...వినూత్న తండ్రి ఆ పెళ్ళికి ఒప్పుకోలేదు. వినయ్ తల్లి కూడా అంగీకరించలేదు.

వినూత్న తండ్రికి 'వినయ్ నిరుద్యోగి, బీదవాడూ' అనే అభ్యంతరం! వినయ్ తల్లికేమో 'ప్రేమ పెళ్ళి కాబట్టి కట్నం రాదనే భయం!

లక్ష రూపాయలైనా తన కొడుక్కు వస్తాయనీ, దాన్తో తన కూతురి పెళ్ళిచేయాలని సంకల్పం!

వినయ్ స్పష్టంగా తల్లితో చెప్పాడు.

"కట్నం రాకున్నా ఫర్వాలేదు. నాకు కట్నం ముఖ్యం కాదు.నేను ప్రేమించాను. పెళ్ళిచేసుకుంటాను."

వీరిద్దరి పెళ్ళికి అటూ...ఇటూ ఎవరూ ఒప్పుకోక పోవటంతో. తమ స్నేహితుల సహకారంతో రిజిష్టర్ మారేజ్ చేసుకున్నారు.

ఈ విషయం వినూత్న తండ్రికి తెల్సింది. ఒక రోజంతా ఆలోచించి, పిల్లవాడి తల్లి దండ్రుల వద్దకెళ్ళి అల్లుణ్ణి పిల్చి, "జరిగిందేదో జరిగిపోయింది...మా సంతృప్తి కోసం మేము బాజా భజంత్రీల్తో శాస్త్రోక్తంగా బంధు మిత్రుల మధ్య పెళ్ళిచేస్తాం కాదనకండి" చెప్పాడు.

ఆయన మాటలకు అందరూ సంతోషించారు.

మామగారి మాటలకు వినయ్ ఇలా జవాబు చెప్పాడు.

"నా కభ్యంతరం లేదు మామగారూ! భారీగా అందర్లా మాకు మళ్ళీ పెళ్ళిచేయాలని మీరు భావిస్తే నేను కాదంటానా? మరి అందరిలా నాక్కూడా వరకట్నం, ఇతర కట్నాలూ ఇచ్చి కన్యాదానం చేస్తే బావుంటుంది"!

మామ నోరు తెరిచాడు.

వినయ్ తల్లి ముఖం వికసించింది!★